ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వార్త మెయిన్‌లో

తెలుగు జాతి ఆత్మ గౌరవం ఎన్టీఆర్

వార్త 8 లో..



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 19, జనవరి 2025 | 8 పేజీలు

జిల్లాలో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి హార్టికల్చర్ హబ్‌గా చేస్తాం

గోదారి జలాలు రాయలసీమకు తేవడమే ఆయన ఆశయం : ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మైదుకూరు ఆంధ్రప్రదేశ్ లోనే అత్యంత వెనుకబడిన రాయలసీమలో ఎందుకు పడిన రాయలసీమను రత్నాలసీమగా తీర్చిదిద్దమే రాయలసీమలో ఉన్న ప్రతి ప్రాజెక్టుకు పట్టు సీమ ద్వారా ప్రాజెక్టులకు నీటిని నింపాలని కడప జిల్లాలో ఉన్న కడప జిల్లాలో ఉన్న ప్రతి ప్రాజెక్టుకు నీరు పుష్కలంగా ఉండే విధంగా జిల్లాల ఆర్టికల్చర్ అబ్బుగా ఉండే విధంగా చేయాలని జీవిత ఆశయంగా ఆయన ముందుకు పోతున్నామని రాజోలు ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించేందుకు శ్రీకారం చూస్తామని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు జిల్లా పర్యటనలో భాగంగా మైదుకూరు నియోజకవర్గంలోనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు మైదుకూరు నియోజకవర్గం కార్యక్రమానికి శ్రీకరం చుట్టడం అభినందనీయం ఉందని ఆయన పేర్కొన్నారు అందులో భాగంగానే రాయలసీమలో ఉండే ప్రాజెక్టులన్ని పూర్తిచేసి ఆర్టికల్చర్ అబ్బుగా చేస్తాం ప్రతి రైతు కలలో ఆనందం చూడడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని గండికోట రిజర్వాయర్ సుందరంగా తీర్చిదిద్ది ఒక మంచి ప్రదేశంగా టూరిస్టులు చూసే విధంగా తీర్చిదిద్దుతామన్నారు కుప్పర్తి అభివృద్ధికి శ్రీకారం చుట్టి ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చే విధంగా యువతకు ఉపాధి కల్పిస్తామని కడప జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నాడు స్థానిక శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధికి వెనుకంచిలో ఉందని అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే విధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా రాజోలు ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు ఎకరాకు సాగునీరు అందిస్తామని గత ప్రభుత్వం చేయలేనిది చేసి చూపిస్తామని నియోజకవర్గంలోనే పాలిటెక్నిక్ కాలేజీ మార్కెట్ భవనం చేనేత భవనం ఏర్పాట్లు చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగా సమస్యల కోసం కొంత కృషి చేస్తానని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఖజానా ఖాళీ కావడంతో అభివృద్ధి కి కొంత ఆటంకాలు దూరంగా ఉన్నామని త్వరలో శాసనసభ్యులు ఆశయాన్ని నెరవేసేందుకు కృషి చేస్తానన్నారు ప్రస్తుతం మైదుకూరు పట్టణానికి 40 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తాగునీటికి రోడ్లకు నిధులు కేటాయిస్తున్నామన్నారు తన సొంత మండలం బ్రహ్మంగారిమఠం తెలుగంగ ప్రాజెక్టును టూరిజం శాఖగా ప్రకటించాలని దృష్టికి తీసుకెళ్లారు సమస్యల తను కృషి చేస్తానని ప్రస్తుతం నిధులు లేకపోవడంతోనే సమస్యలు పరిష్కారం చేయలేకున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో స్వచ్ఛందంగా ప్రతి నెల మూడో వారంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ప్రజలకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందపై అడుగులయ్యాలని తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మన సంపాదనను మనమే తయారు సృష్టించాలన్నారు ఎరువులు తయారు చేసుకునేందుకు కూరగాయల పంట మన పరిశ్రమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకున్నవెందుకు శ్రీకరం చుట్టాలన్నారు గతంలో 2015,16 పచ్చదనం పరిశుభ్రం కార్యక్రమానికి శ్రీకర చుట్టడం మోడీ కూడా ఆయన నభినందించాడని మళ్లీ అదే వైపు పరుగులు తీయాలని దేశం మన ఆంధ్ర వైపు చూడాలని స్వచ్ఛ ఆంధ్ర తీర్చిదిద్దాలని ప్రజలు సహకారం కావాలన్నారు ప్రతి మహిళ ఆత్మగౌరాన్ని కాపాడేందుకు ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఇవ్వడం తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు ఇప్పుడు మళ్ళీ ప్రతి మహిళ దీపం పథకం కింద గ్యాస్ మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని శ్రీకారం చుట్టామన్నారు ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ అదేవిధంగా ప్రతి ఇంటికి పైపు లైన్ ద్వారా గ్యాస్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రధానితో ఆలోచన చేస్తున్నా త్వరలో త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మూడు సెంట్లు స్థలము పక్కా గృహాలు, మంజూరు చేస్తామన్నారు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలము కేటాయించేందుకు ఈ ప్రాంత జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరుగుతుం దన్నారు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కార్పొ ంషన్ చైర్మన్ పట్టాభిరాము, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత, శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్, జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డి, పుత్త చైతన్య రెడ్డి, కడప శాసన సభ్యురాలు, మాధవి రెడ్డి, పొద్దుటూరు శాసనసభ్యులు, వరదరాజు రెడ్డి,, ఎమ్మెల్సీ రాజగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్, చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్, అదితి సింగ్ వివిధ జిల్లా శాఖ అధికారులు, బద్వేల్ ఆర్డీవో, చంద్రమోహన్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి:కలెక్టర్

విశాలాంధ్ర-సుండుపల్లె: జిల్లాలో చేపట్టిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం టి సుండుపల్లి మండలం మడితాడు గ్రామంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, అధికారులు, నాయకులతో కలిసి గ్రామ శివారులో ఉన్న చెత్తాచెదారాలను తొలగించే కార్యక్రమంలో స్వయంగా కలెక్టర్ పాల్గొని అక్కడ ఉన్న చెత్తాచెదారాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం మడితాడు గ్రామంలోని జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సమావేశంలో కలెక్టర్ పాల్గొని స్వచ్ఛత పాటిస్తామని పాల్గొన్న వారందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ కార్యక్రమాన్ని నేడు కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించి రాష్ట్రంలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన జిల్లా వ్యాప్తంగా కూడా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల ఒకొక్క అంశంతో జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలను పాటించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయడం, నిత్య జీవితం లో పరిశుభ్రతను పాటించే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మన సంస్కృతిలో కూడా పరిశు భ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా మన తరం, మన పిల్లలకు అలాగే భావితరాలకు కూడా పరిశుభ్రతకు అంతే ప్రాముఖ్యత ఇచ్చేలా మనందరిలో ఒక చైతన్యం రావాలి. మన గ్రామంలోని చెత్తను, మురికి కాలువలను, పరిస రాలను ప్రజల భాగస్వామ్యంతో అటు ప్రజా ప్రతిని ధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సమిష్టిగా పరిశుభ్రతలో భాగస్తులు కావాలి. ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా, చెత్తను తీసుకొని వెళ్లడానికి వచ్చిన వారితో గౌరవంగా ప్రవర్తిస్తూ తడి చెత్త పొడి చెత్త విడివిడిగా అందజేయాలి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ దైవాదీనం, ఎంఈఓ వెంకటేష్ నాయక్, రవీంద్రనాయక్, ఐసిడిఎస్ పిడి, ఇన్చార్జి పంచాయతీ అధికారి, మండల టిడిపి నాయకులు కళ్లే రెడ్డప్ప, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి శివరామ్ నాయుడు మండల తెలుగు యువత అధ్యక్షులు మాలేపాటి సురేష్ నాయుడు, బెల్లాల రమణ, గ్రామ అధ్యక్షుడు సుబ్బరాము, జనసేన నాయకులు శ్రీనివాసులు, సర్పంచ్ షరీఫ్, స్థానిక ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సిపిఐ బహిరంగ లేఖ

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రాజెక్టులు, ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే పనులకు అవసరమైన నిధులు కేటాయించి ఎంఎస్ఎమ్ఈ టెక్నాలజీ సెంటర్ ఏపీజీవీ ప్రధాన కార్యాలయం తరలింపు పై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విడుదల చేసిన బహిరంగ లేఖలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కె.సి కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకోసం రాజోలి 2.9 టియంసిల సామర్థ్యంతో, గాలేరు - నగరి, తెలుగుగంగ, హంద్రీనీవా రెండో దశ పనులు, పంట కాల్వల నిర్మాణానికి, పునరావాసం, పరిహారానికి నిధులు, సోమశిల భూ నిర్వాసితులకు ఉద్యోగాలు శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు అమలు చేయాలి. యం.ఎస్.యం. ఈ టెక్నాలజీ సెంటర్, ఎపిజిబి ప్రధాన కార్యాలయం కడపలో కొనసాగించాలి. కడప జిల్లా చిరకాల కాంక్ష ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం తక్షణం చేపట్టాలి.

-2లో

జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి) ఆర్.టి.పి.పి నిర్మాణంలో భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి. పులివెందుల మెడికల్ కాలేజీలో అడ్మిషన్స్ నిర్వహించాలి. గత పది సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న పోరుమామిళ్ళ మండలం తిరుపతిరెడ్డి కాలనీ, బద్వేల్ మండలం భగత్‌సింగ్ నగర్, సి.ఆర్ నగర్ (సి.కొత్తపల్లె), వాకరావేట సిపిఐ కాలనీ, గోపవరం మండలం పి.పి కుంట కాలనీ ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి, మౌళిక సదుపాయాలు కల్పించాలి. కడప - బెంగుళూరు రైల్వే పనులు పున: ప్రారంభించాలి. వై.వి.యు, ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలో అక్రమ నియామకాలపై చర్యలు తీసుకుని, లైంగిక వేదింపులకు పాల్పడిన వి.సి క్రిష్టారెడ్డిని తొలగించాలి. గత ప్రభుత్వంలో జిల్లాలో 22ఎ చట్ట సవరణ ద్వారా తప్పుడు డాక్యుమెంట్స్ ద్వారా, అసైన్మెంట్ పేరుతో భూములు ఆక్రమించిన వారిపై, సహకరించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకుని, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, సాగుభూమి పంపిణీ చేయాలి. మూతపడ్డ చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం తెరిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, కేసీ బాదుల్లా పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : దివంగత నేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి. బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు పేద ప్రజల కోసం కూడు, గుడ్డ, గూడు అనే విధానంతో కిలో బియ్యం రెండు రూపాయలకే ఇచ్చి అలాగే జనతా వస్త్రాలు నివాసం ఉండడానికి పక్కా ఇల్లు ఇచ్చి పేద ప్రజల గుండెల్లో స్థానం పొందిన మహనుభావుడు నందమూరి తారక రామారావు చిరస్థాయిగా తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం పనిచేశారని గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పెత్తందారుల కనుసన్నల్లో నడుస్తున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సామాన్య ప్రజలు కూడా ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కూడా ప్రజాప్రతి నిధులుగా ఎన్నుకోవడానికి పునాది సృష్టికర్త స్వర్గీయ ఎన్టీ రామారావు గారేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, దేవగుడి యూత్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి,నాగేంద్ర యాదవ్,నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

మునెల్లి సుబ్బరాయుడుకు

మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఘన నివాళులు

విశాలాంధ్ర- అట్లూరు: అట్లూరు మండలంలోని కమలకూరు, నారాయణరాజుపేట గ్రామానికి చెందిన మున్నెల్లి సుబ్బరాయుడు సుమారు (65) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి శనివారం ఉదయం బద్వేల్ సిద్దవటం రోడ్డు రిక్షా కాలనీలోని మృతుని నివాసం వద్దకు వచ్చి సుబ్బరాయుడు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే మృతుని కుటుంబ సభ్యులతో వారు కాసేపు మాట్లాడి మంచి వ్యక్తిని కోల్పోవడం నిజంగా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి, మరో సీనియర్ నాయకులు ఉప్పతి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య , ఉప్పతి సుబ్బారెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, గాండ్లపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేయాలి

ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి రాజధాని ప్రాంతంలో చేపట్టే ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ కోరారు. శనివారం పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో జిల్లా మహాసభలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా 15వ మహాసభలు ఈనెల 25, 26వ తేదీల్లో బద్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్నామని 25న జరిగే బహిరంగ సభకు యువత తరలి రావాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటి భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని అయినటువంటి అమరావతిని ఫ్రీ జోన్ చేస్తూ ఉత్తర్వులు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ.శరత్‌కుమార్, పట్టణ నాయకులు దస్తగిరి, రాజా, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్

ఎమ్మెల్యే, చైర్మన్

(కెడీపీ పోటో 20)

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పేదల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు యుగపురుషుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టి రామారావు తన జీవితాన్ని అంకితం చేశారని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి కొనియాడారు. ఎన్టీ రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం ఎన్టీరామారావు కాంస్య విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. రక్తదాన శిబిరంలో రూపానందరెడ్డి పిఏస్ వేణు, అనుచరులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చైర్మన్ మాట్లాడుతూ హస్తినాపురం (ఢిల్లీ)లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని అణాపైసలకు అమ్ముకుంటున్న సమయంలో తెలుగువారి ఆత్మగౌరవం అంటూ ఆవిర్భవించిన టిడిపి నేటికీ ప్రజల గుండెల్లో మార్మోగుతుందన్నారు. తెలుగు చలనచిత్ర రంగంలో, భారతదేశ రాజకీయ రంగంలో సంచలనాత్మక మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతం అన్నారు. ఒక చైతన్య ప్రభంజనం అమాయకత్వాన్ని నిదుర తట్టి లేపిందన్నారు. అనుకున్నది సాధించేంత వరకు అలుపు ఎరక్కుండా పోరాడే మొండి పట్టుదలకు మారుపేరైన మహా మనిషి అన్నారు. భారతదేశ రాజకీయాలలో శిఖర సమానుడు,ఆజాత శత్రువుగా నిలిచిన అతి కొద్దిమంది నాయకులలో అగ్రగణ్యుడు అన్నారు. అనుక్షణం పేదల క్షేమాన్ని కాంక్షించిన స్ఫూర్తిప్రదాత దార్శనికత గల రాజనీతిజ్ఞుడు అని పేర్కొన్నారు.రాజకీయ కవిసార్వభౌముడు ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం అని పిలుపునిచ్చారు. 5 మండలాలు రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాలకు, చిత్ర పటాలకు తెలుగు తమ్ముళ్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాతంశెట్టి నాగేంద్ర, కట్టా గుండయ్యనాయుడు, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్, ముక్కా విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి, యామల శిద్దేశ్వర, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, కోడూరు జనార్దన్ నాయుడు,కల్లా చలపతి, గునిపాటి చెన్నరాయుడు, చంద్రమోహన్, సంగరాజు రవికుమార్ రాజు, కట్టా బాలాజీ,గంగరాజు వెంకటేశ్వరరాజు, పొన్నాటి వాసుదేవరెడ్డి, గంగరాజు పుష్పలత, కట్టా మనోజ్, లారీ సుబ్బరాయుడు, నాగార్జున, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, మునిపెంచల్ రెడ్డి, నగిరిపాటి సంతోష్ కుమార్, దుద్యాల జయచంద్ర, బిల్లా కృష్ణమూర్తి, ఎన్ఆర్ఐ రమేష్ యాదవ్, గుత్తి నరసింహులు, సయ్యద్ లాల్ బాష, కొమరాల రాజశేఖర్, తిమ్మి శెట్టిపల్లి మణి కొడిమణి, మౌలా పఠాన్, బుంగటావుల రాజశేఖర్, మారెళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

నేడు లేబాక తులసి రెడ్డి సంస్మరణ సభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్నేహశీలి, సహృదయుడు, పరోపకారి, అందరి బంధువు స్వర్గీయ లేబాక తులసి రెడ్డి సంస్మరణ సభ ఆదివారం సాయంత్రం జార్జి కారొనేషన్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. కీ॥శే॥ లేబాక తులసీ రెడ్డి 1961 జూలై 15న కమలాపురం మండలం కోగటం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక, ఇంటర్, డిగ్రీ విద్యను ప్రొద్దుటూరులో పూర్తి చేశారు. 1986 సంవత్సరంలో అనంతపురంలో నెలకొన్న శ్రీ కృష్ణదేవరాయల విశ్వవిద్యాలయంలో సుదీర్ఘ కాలం పాటు బీఎల్, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ వంటి వివిధ కోర్సులు అభ్యసించారు. మన రాయలసీమ ప్రాంత వాసులైన పేద, ప్రతిభ గల విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో సీట్లు ఇప్పించడమే కాక వారికి ఎదురైన ఎన్నో సమస్యలకు ఒక సోదరునిగా పరిష్కారం చూపుతూ అండగా నిలిచారు. వారు అందించిన సాయం వలన నేడు వేలాది మంది విద్య, న్యాయ, పోలీసు, గ్రంథాలయ వంటి ప్రముఖమైన శాఖలలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. తులసిరెడ్డి తనను వెతుక్కుంటూ వచ్చిన విశ్వ విద్యాలయ ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన మహామనిషి, ఎందరో జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి, మొత్తం జీవితాన్ని పరోపకారం కోసమే గడిపిన మహనీయుడు. తనకంటూ ఏమి మిగిల్చుకోకుండా తనను ఆశ్రయించిన వారి ముఖంలో ఆనందాన్ని చూసి గర్వపడే అల్ప సంతోషి. రూపంలో సాధారణ సగటు వ్యక్తిగా కనిపించే అసాధారణ వ్యక్తి 63ఏళ్ల తన జీవితంలో స్వార్థం చేసుకోని నిరాడంబర వ్యక్తి. అటువంటి తులసి రెడ్డి డిసెంబర్ 27వ తేదిన స్వర్గస్తులైనారు. వారి సేవలను, జ్ఞాపకాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం మనకు, మిత్రులకు ఉందని కావున వారి సంస్మరణ సభకు అందరూ విచ్చేసి ఘన నివాళి అర్పించాలని తెలిపారు.

"స్వచ్ఛ ఆంధ్ర,-స్వచ్ఛ దివస్" పేరుతో

పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాం ఆర్డీవో

విశాలాంధ్ర- రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ "ఆంధ్ర - స్వచ్ఛ దివస్" పేరుతో ప్రభుత్వ కార్యాలయాలు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు.ఆయన పీలేరు పట్టణంలోని పలు శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్, పంచాయతీ కార్మికులతో కలసి పీలేరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు అనంతరం కూ దలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రోడ్లు, కాలువలు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్లాస్టిక్ వాడకాలు నిషేధిస్తూ ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం జరుపుకోవాలని ఆయన సూచించారు.అదే క్రమంలో పీలేరు పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్ర - దివస్" కార్యక్రమం చేపట్టి,ప్రతినెలమూడో శనివారం జరిగే కార్యక్రమం గురించి సిబ్బందికి తెలియజేస్తూ సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో పీలేరు తహసిల్దార్, ఎంపీడీవో, వైద్యులు మెడికల్ సూపరింటెంట్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు, పోలీసులు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో భానుమూర్తి రావు, హౌసింగ్ ఏఈ బి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి జి అశోక్ ,ఉప సర్పంచ్ ఆర్ ఎల్లయ్య ,ల ఆధ్వర్యంలో క్రాస్ రోడ్ నాలుగు రోడ్ల కోడెల గాంధీ చౌక్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మన ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించి నాలుగు రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని ఇతర వ్యర్థ పదార్థాలను పరిశుభ్రం చేయడం జరిగినదని అన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ కాలనీ వద్ద నుండి క్రాస్ రోడ్ల కూడలి వరకు ర్యాలీని చేసి మానవహారాన్ని నిర్వహించి ప్రభుత్వ ప్రతిజ్ఞను చేయడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో %ఱ0=ఠ% ,అంగన్వాడి సూపర్వైజర్ అరుంధతి , సత్తాజ్, అంగన్వాడీ టీచర్లు బీసచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, జడ్పీ బాలికల విద్యార్థినీలు ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కారణజన్ముడు స్వర్గీయ నందమూరి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె :-తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు కారణజన్ముడని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబునిచ్చారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పట్టణంలో జరుపుకున్నారు. ఇందులో భాగంగా కమ్మగడ్డ వీధి ఎన్టీఆర్ సర్కిల్, నిమ్మనపల్లి సర్కిల్ తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసిన మహనీయుడని కొనియాడారు. పార్టీని స్థాపించిన ఆరు నెలల్లోనే అత్యధిక శాసనసభ స్థానాల్లో విజయం సాధించి తెలుగువారి సత్తాను ఢిల్లీకి తెలియజేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధన కోసం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని వెల్లడించారు. అనంతరం నిమ్మనపల్లి కూడలి నందు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మోడెం సిద్దప్ప, ముసలికుంట నాగయ్య, బాలుస్వామి,షంషీర్, నాగూర్ వలి, ఉప్పు రామచంద్ర, జెసిబి మధుసూదన్, దేవేంద్ర, పులి మహాలక్ష్మి, రాధమ్మ, భారతి నాయుడు, నాగమణి, లక్ష్మీదేవి,హసీనా తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీని సత్వరం నిర్మించాలి

సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పట్టణ సమితి స్థానిక ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి మన జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని సత్వరమే నిర్మించాలని, మీరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఒత్తిడి తీసుకురావాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదలు, జగన్మోహర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు అందరూ మాటలతో ఊరిస్తున్నారు తప్ప, ఏ ఒక్కరూ మాటకు కట్టుబడి లేరని అన్నారు. కరువు జిల్లాకు కడప స్టీల్ ఫ్యాక్టరీ ఎంతో అవసరం కనుక మీరు ఈ విశమన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించేటట్లు ఒత్తిడి తేవాలని, ఆ మేరకు ఆయనతో ఒక ప్రకటన చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సమితి సభ్యులు మచ్చా శ్రీను, చంద్రశేఖర్, మద్దిలేటి, మీరావల్లి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, సహాయ కార్యదర్శి వాసు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం పట్టణ పరిధి నందు నగర పంచాయతీ వారి ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయగలిగామని మున్సిపల్ కమిషనర్ పగడాల జగనాథ్ తెలియజేశారు. పట్టణంలో పలు ప్రాంతాలలో చెత్త కుప్పలను తొలగించి ఆ ప్రదేశంలో రంగురంగుల ముగ్గులు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పట్టణంలోని కాలువలోని పూడికతీత పనులను జెసిబి ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మేరీ ప్రసంగిస్తూ పట్టణ ప్రజలు పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని వీధులలో కాలువల్లో చెత్తను పారే వేయకుండా వారి ఇంటి వద్దకు వచ్చే మునిసిపల్ వాహనమునకు అందించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు బాదుల్లా, మెప్మా ఆర్పీలు, సిఓలు లావణ్య, ప్రజ్యోత్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తితో అభివృద్ధి చెందాలి :మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో ప్రతి ఒక్కరూ సొంత తెలివి తేటలు ఉపయోగించి కష్టపడి పనిచేసి స్వశక్తితో అభివృద్ధి చెందాలని,పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కోరారు.కోడూరు టౌన్ లో ఎంజి రోడ్డు,తులసీ స్కూల్ సమీపంలో వైసిపి మైనార్టీ నాయకులు సంధాన్ భాష అధ్వర్యంలో ఏర్పాటు అయిన నూతన బ్యాటరీల ఎస్ఎం మాషాల్లాహ్ ట్రేడర్స్ షాపును శనివారం ఉదయం వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ను,వైసిపి జిల్లా కో ఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్ భాష ను, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి లకు సంధాన్ భాష శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.వ్యాపారం బాగా జరిగి అభివృద్ధి చెందాలని ముఖ్య అతిథులు పెద్దలు సంధాన్ భాష ను హృదయ పూర్వకంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ రమేష్ బాబు,మల్లు కృష్ణారెడ్డి,కొప్పల శంకరయ్య,మాదినేని వెంకటరెడ్డి, గౌతంరెడ్డి, వైఎస్ కరీముల్లా,ఫారూఖ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని దేవుని ఆశీస్సులతో వ్యాపారం బాగా జరగాలని కోరారు.

పార్టీ కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : వైసిపి పార్టీ కొరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లాగా పని చయాలని. మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష. పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నివాస కార్యాలయం నందు కడప నగర నూతన అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు అంజాద్ భాషా సన్మానించిన 49వ డివిజన్ నాయకులు శీను, విద్యార్థి విభాగం నాయకులు సందీప్ రెడ్డి, గురు ప్రసాద్, పాస్టర్ విజయ్ కిషోర్,జాన్.లు సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య యాదవ్, సౌత్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జిల్లా సెక్రటరీలో తోటా కృష్ణ, రమేష్ రెడ్డి, పేట నాగరాజు, కార్పొరేటర్ అజ్మతుల్లా తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో తహసిల్దార్

విశాలాంధ్ర - ఖాజీపేట : పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించాలని ఖాజీపేట తహసిల్దార్ మహబూబ్ బాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కాలువల్లో పూడిక తొలగింపు, సామూహిక మరుగుదొడ్ల శుభ్రం, ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర ప్రాంతాల్లో పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట తహసిల్దార్ మహబూబ్ బాషా, జిల్లా తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి సారే రామా నాయుడు, ఆర్ ఐ కరిముల్లా,రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాకారం చేద్దాం

విశాలాంధ్ర-మదనపల్లె : సమిష్టి కృషితో స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాకారం చేద్దామని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు. శనివారం కురవంక పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ పంచాయతీలో మెరుగైన పారిశుద్ధ్యం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివన్నారు. పంచాయతీ లోని ప్రజలు పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకోవాలని, తద్వారా స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కృష్ణమూర్తి, నాగరాజ, పంచాయతీ కార్యదర్శి షబానా, బీవైఎస్ పునీత్ పాల్గొన్నారు.

రాములోరి సన్నిధిలో రామచంద్రయ్య దంపతులు

విశాలాంధ్ర -ఒంటిమిట్ట : శ్రీ కోదండ రాముడిని సి రామచంద్రయ్య దంపతులు శనివారం దర్శించుకున్నారు. శ్రీ కోదండ రాముని దర్శనం నిమిత్తం శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట హరిత రెస్టారెంట్ కు చేరుకుని బస చేశారు. ఇక్కడికి విచ్చేసిన ఆయనకు ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో టిడిపి నేతలు స్వాగతం పలికారు. శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోశయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపుతున్న అన్నదాత చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలన్న తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేరుస్తూ పేదలకు పట్టెడు అన్నం పెడుతున్న చల్లా రాజగోపాల్ కుటుంబ సభ్యులను పలువురు హర్షిస్తున్నారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దఎత్తున పేదలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లా డుతూ అన్ని దానాలలో కెల్ల అన్నదానము గొప్పదని అన్నారు. ప్రతి శనివారం తన కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరాజు, చల్లా రవి, సీతంపల్లె రమణ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-గాలివీడు : టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిరస్మరణీయులని మాజీ యంపిపి వెంకటనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం యన్ టి ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నాలుగు రోడ్ల కూడలి గేట్లో యన్టిఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారథి రెడ్డి, మాజీ సర్పంచ్లు మహమ్మద్ రియాజ్, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస రాజు, భద్రప్ప, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, మిట్టపల్లి వెంకట్రామి రెడ్డి,వెంకట శివారెడ్డి, నాగేశ్వర్ రావు, శ్రీనివాసులు రెడ్డి, కసి రెడ్డి వెంకట శివా రెడ్డి, వీర రాఘవులు, రామ్మోహన్ నాయుడు, శ్రీకాంత్,సాయి నాథ్ రెడ్డి, మిటే నాయక్, సురేష్, కదిరి నాయుడు, తది తరులు పాల్గొన్నారు.

టేకురు పేటలో స్వచ్ఛ కార్యక్రమాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా టేకురుపేట పంచాయతీలోని చర్చ్ జడ్పి ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న చెత్తకుప్పలను జెసిబి డోజర్లతో తొలగించారు. సర్పంచ్ కల్లూరు రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో చెత్త కుప్పలను తొలగించడంతో పాటు వీధులను శుభ్రం చేశారు. మండలంలోని 17 పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమములో భాగముగా శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టారు. మండల అధికారులు వీటిని పర్యవేక్షించారు. ప్రతి మూడో శనివారం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను చేపడతామని ఎంపీడీవో రమణారెడ్డి చెప్పారు.

పరిసరాల శుభ్రతే ప్రగతికి తొలిమెట్టు

విశాలాంధ్ర-గాలివీడు : పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం అందరి బాధ్యత అని ఎంపిడిఓ జవహర్ బాబు పేర్కొన్నారు. శనివారం సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి తో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. గాలివీడు పట్టణంలో పలు శాఖల సిబ్బందితో కలిసి బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి పరిస్థితుల్లో శుభ్రత గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. గాలివీడును పరిశుభ్రమైన మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి, సచివాలయం, వెలుగు పారిశుద్ధ్య, రెవెన్యూ, ఆరోగ్య,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మంటపంపల్లెలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని మంట పంపల్లె గ్రామ పంచాయతీ, శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ రెవెన్యూ సదస్సులో పలు విషయాలు భూ సమస్యలపై ప్రజలు ను స్వయంగా మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య ప్రజలను పలు సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం దిశగా అడుగులు వేయాలని అధికారులకు సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, మండల తాసిల్దార్ వెంకటరమణమ్మ, డిప్యూటీ తాసిల్దార్ అంజనా గౌరి,మండల సర్వేన ప్రియాంక , మంటపంపల్లె విఆర్ఓ శ్రీనివాసులు ,రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్ వెంకటయ్య ,ఎంపిటిసి సుంకేసుల భాష, మండల టిడిపి నాయకుడు ముద్దుకృష్ణారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు మండల ఉపాధ్యక్షుడు మౌలాలి శంకర్ రెడ్డి ,షరీఫ్ ,బాదుల్లా ,చంద్రమౌళి, చంద్రబాబు ,వెంకటసుబ్బారెడ్డి టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి వినతిపత్రం

విశాలాంధ్ర - మైదుకూరు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జర్నలిస్ట్ కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు అక్రిడేషన్ల విషయంలో, ఇళ్ల స్థలాలు మంజూరు విషయంలో తీవ్ర అన్యాయం జరిగింది. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాల్సిందిగా సవినయంగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కరోనాతో మృతి చెందిన జర్నలిస్టులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని తమిళనాడు తరహా లో 60 ఏళ్లు నిండిన జర్నలిస్టులకు పింఛను ఇవ్వడం జరుగుతుంది. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేయాలనీ కోరుకుంటు న్నామన్నారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన జర్నలిస్టులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. జర్నలిస్టులకు ప్రమాద భీమా ఇవ్వాలని కోరుతున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో పారదర్శకంగా అక్రిడేషన్లు మంజూరు చేసారు. అలానే ఇప్పుడు కూడా జర్నలిస్టులకు అనుకూలమైన జీవో తీసుకురావాలి జిల్లాలో అక్రిడేషన్లు టీడీపీ హయాంలో ఇచ్చినన్ని గత ప్రభుత్వం వాటిని తగ్గించి అన్యాయం చేసిందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నామని జర్నలిస్టులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్ట్ ఫోరం జిల్లా కన్వీనర్ శ్రీకాంత్, గౌరవ సలహాదారులు సుధీర్, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కిశోర్, కో కన్వీనర్ కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా కో కన్వీనర్ రామచంద్ర, ఇతర టిజెఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బిసి ఆవిర్భావ సభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని దాదాపు 20 బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు చౌడం జొల్లు కొండయ్య తెలిపారు. శనివారం స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు కొండయ్యతో పాటు కార్యనిర్వాహక అధ్యక్షులు కాటా రామదాసులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు అయిన జాజుల శ్రీనివాస్ గౌడ్, మరియు రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తల లింగమూర్తి, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, రాష్ట్ర బి. సి.యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేడికుర్తి జీవన్ కుమార్, కోశాధికారి హెబ్బార్ వెంకోబారావు, గౌరవ అధ్యక్షులు బిడిగించల చంద్రమౌళి పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలి

సాగు భూమి సాధన సమితి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని రా.రా. గ్రంథాలయంలో భూ సాధన సమితి ఆధ్వర్యంలో లబ్ధిదారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్కే శంకర్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలి. కడప జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఈ సమావేశం నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు.సాగు భూమి కై అర్హులైన పేదలతో జిల్లాలోని నాలుగు ఆర్డీవో కార్యాలయాలలో అర్హులైన పేద రైతులతో అర్జీలను సమర్పించడం జరిగింది. జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భూ సాధన సమితి ఆధ్వర్యంలో అర్హులైన పేద రైతులతో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని త్వరలో ముట్టడిస్తామని సమావేశంలో వారు హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం టిడిపి ప్రభుత్వం అర్హులైన ఎస్ టి,ఎస్ సి, బి సి,మైనారిటీ, పేదలందరికీ రెండు ఎకరాల సాగు భూమి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటువంటి నాలుగు రెవిన్యూ డివిజన్ల పరిధిలో దశలవారి ఉద్యమంగా ఆయా డివిజన్లో ఉన్న అర్హులైన పేదల జాబితాను సిద్ధం చేయడానికి అధికార పార్టీ నేతలకు బానిసలై మొద్దు నిద్రలో ఉన్న అధికారులను తట్టిలేపడానికి ఈ సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో అర్హులైన పేదల రైతుల జాబితా సిద్ధం చేయాలని సిద్ధం చేసిన జాబితాలను అసైన్డ్ కమిటీకి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కే మునెయ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మం, బి.శంకర్ నాయక్, నాయకులు అర్హులైన పేద రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై రేపు

రాజీవ్ మిశ్రా కమిటీకి అభ్యంతరాలు తెలపండి

విశాలాంధ్ర-రామాపురం : ఎస్సీ కులాల వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ మిశ్రా కమిటీకి మండలములోని ఎస్సీ కులాలవారు అభ్యంతరాలు ఉంటే ఈనెల 20న చిత్తూరులో జరిగే రాజీవ్ మిశ్రా కమిటీ ముందు హాజరై తమ అభ్యంతరాలు తెలపాలని అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ కోరారు. రామాపురంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కులాల వర్గీకరణ కొరకై ఎస్సీ కులాల వారి అభ్యంతరాల కొరకు ప్రభుత్వం రాజీవ్ మిశ్రా కమిటీ ఏర్పాటు చేసిందని ఈ కమిటీ ఈనెల 20న చిత్తూరు జిల్లాలో పర్యటిస్తుందని మండలంలోని కాకుండా అన్నమయ్య జిల్లా లోని ఎస్సి కులాల వారు తమ అభ్యంతరాలను రాత మూలకంగా కమిటీకి తెలపాలని ఆయన అన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ

విశాలాంధ్ర-రామాపురం: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై మండల అధికారులు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయల సముదాయంలో శనివారం ఎంపీడీవో జాషువా ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఉపాధి ఏపీవో ప్రజల ఆధ్వర్యంలో వెలుగు ఏపిఎం దేవయాని వారి కార్యాలయం సిబ్బంది కలసి మానవహారం చేపట్టి స్వచ్ఛత శుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మన ఇంటిని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం తద్వారా మన వీధి మన గ్రామం మన మండలం జిల్లా మన రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటాయని స్లొగన్స్ తో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ ఏవో సిబ్బంది ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఉపాధి హామీ టిఏలు, ఎఫ్ఎలు, వెలుగు సీసీలు యానిమేటర్లు, మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-గాలివీడు : పట్టణంలోని పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, గండిమడుగు శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఈఓ కొండారెడ్డి ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ పరిసరాల్లో చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుతో ప్రతీ మాసం మూడో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీరారెడ్డి, పవన్ కుమార్, మణి కుమార్, హరిక్రిష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై మాట్లాడేటప్పుడు

పురందేశ్వరి, లంకా దినకర్ వాస్తవాలు తెలుసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇటీవల ఆర్.ఎస్.ఎస్. చీఫ్ మోహన్ భగవత్ అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని వ్యాఖ్యానించారు. 2025 జనవరి 15న, ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ స్పందిస్తూ, భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తాయని, 1947లో మనకు స్వాతంత్ర్యం రాలేదని చెప్పి దేశ ప్రజలను అవమానించారని, బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులను కించపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడటాన్ని ఆపాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. పై అంశం మీద ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల చైర్మన్ భాజపా ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన అధికార ప్రతినిధి లంకా దినకర్ రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్‌డి విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు. కాబట్టి పురందేశ్వరి, లంకా దినకర్ రాహుల్‌గాంధీపై, కాంగ్రెస్ పార్టీపై వ్యాఖ్యలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూరతోటి విజయ్ కుమార్, కుల్లాయప్ప, హరి ప్రసాద్, మైనుద్దీన్, సిరాజుద్దీన్, పాల్గొన్నారు.

బీరం శ్రీధర్‌రెడ్డి విద్యాసంస్థలను

సందర్శించిన మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - ఖాజీపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పర్యటన సందర్భంగా శనివారం బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల నిర్వాహకులు బీరం సుబ్బారెడ్డి, తనయుడు శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సీఎం పర్యటనకు వచ్చిన ముఖ్య అతిథులకు భోజనం వసతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బీరం విద్యాసంస్థలను సందర్శించారు. ఈ సందర్భంగా బీరం సుబ్బారెడ్డి, వారి కుటుంబ సభ్యులు మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన విద్యను బీరం విద్యాసంస్థలు అందిస్తుండడం అభినందనీయ మన్నారు. విద్యాసంస్థల ఉపాధ్యాయ, అధ్యాపక బృందంను మంత్రి కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రయివేట్ విద్యాసంస్థల జెఏసి కన్వీనర్ డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్లలో గవర్నమెంట్ ఆసుపత్రిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకుడు నంద మూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగ బాధితులకు పండ్లు బ్రెడ్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల టౌన్ టిడిపి పట్టణ అధ్యక్షుడు సన్నపురెడ్డి సంజీవరెడ్డి, రమేష్ నాయుడు, నాగభూషణ్ రెడ్డి, సురేష్, టిడిపి నాయకులు కొండారెడ్డి, కొండయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

వైబియన్ పల్లెలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -కడప రూరల్: తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచి పోయిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వైబియన్ పల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, గొల్లపూడి శివ నారా యణ చౌదరి, మహేంద్ర నాయుడు, పోతు గుంట జయరామయ్య నాయుడు, సిద్ధిక్,పి నాగేశ్వరరావు, బాలసుబ్రమణ్యం నాయుడు, బలగాల బాబు, సన్నపునేని సుబ్బరాయుడు, పోతుగుంట సుబ్బరాయుడు, బాసినేని రెడ్డయ్య నా యుడు, సన్నపునేని బాబు, పథకముడి నరసయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ హై స్కూల్లో జవహర్ నవోదయ పరీక్షలు

విశాలాంధ్ర- కడప : జిల్లా పరిషత్ హై స్కూల్లో జవహర్ నవోదయ పరీక్షలు శనివారం జరిగాయి. మండల కేంద్రమైన సిద్దోటంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో అట్లూరు ఒంటిమిట్ట సిద్దవటం మండలాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు నవోదయ పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ శ్రీరాములు మాట్లాడుతూ ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి లకు ప్రవేశం చుటకు విద్యార్థినీ విద్యార్థులకు నవోదయ పరీక్షలు జరిగాయని మూడు మండలాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు 163 ఉండగా,144 మంది పరీక్షలకు హాజరయ్యారని మండల ఇంచార్జ్ తాసిల్దార్ మాధవి లత సిట్టింగ్ స్క్వాడ్ గా తనిఖీలు చేశారని ఆయన అన్నారు. మండల ఇన్చార్జ్ ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సూర్య చంద్రులు ఉన్నంతవరకు

ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో బ్రతికే ఉంటారు

విశాలాంధ్ర -కడప కార్పొరేషన్ : సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో బ్రతికే ఉంటారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు.వి ఎస్ అమీర్ బాబు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్లోని ,కొండాయపల్లె ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఆయన చనిపోయి ఇప్పటికే 28 సంవత్సరాలు అవుతున్న తెలుగు ప్రజలందరూ గుండెల్లో నిలిచిపోయి ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సానపురెడ్డి శివ కొండారెడ్డి , మన్యం చలపతి నాయుడు, నక్కల శివరాం , కొండా సుబ్బయ్య ,మేకల వెంకటేష్ యాదవ్,సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి , కొంగాని శ్రీనివా సులు యాదవ్, మన్యం భవాని, శేషయ్య నాయుడు, కొండ్రెడ్డి జనార్ధన్ రెడ్డి, బండి జయ శేఖర్ , వెంకటేష్,అన్నిక రమణ , పొట్లు బోయిన శ్రీనివాసులు, డాక్టర్ రమణ, ప్రేమ్ కుమార్ , ఏజాజ్, అశోక్ ,కటారి స్వర్ణలత , చిప్పగిరి మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-రామసముద్రం : తెలుగు ప్రజల ఆరాధ్యుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నాయకుడు మల్ రెడ్డి రూపేష్ రెడ్డి కొనియాడారు శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని మాలేనత్తం గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి వెంకటరమణారెడ్డి సుధాకర్ రెడ్డి శ్రీనాథ్ కిషోర్ హేమంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

సబ్ కలెక్టర్ నైదియాదేవి, చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర - కడప రూరల్: ఆంధ్రప్రదేశ్ పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అందులో భాగంగా అన్నమయ్య జిల్లాను అత్యంత పరిశుభ్రమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, అనధికారులు, మేధావులు యువకులు అన్ని వర్గాల ప్రజలు లక్ష్యంగా పెట్టుకుని లక్ష సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని రాజంపేట సబ్ కలెక్టర్ నదియాదేవి, అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు లు పిలుపునిచ్చారు. శనివారం రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అధికారులు నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర దివస్" కార్యక్రమ ర్యాలీకి రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి , అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజులు ముఖ్యఅతిథిగా హాజరై జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీకి డ్వాక్రా మహిళలు, రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, అన్నమాచార్య యూనివర్సిటీ , పలు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సమద్ థియేటర్, ఆర్ఎస్ రోడ్డు మీదుగా రాజంపేట పాత బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. చివరగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛ ఆంధ్ర దివస్ పై సబ్ కలెక్టర్ నైదియాదేవి , అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రతిజ్ఞ చేయించి పరిసరాల పరిశుభ్రత బాధ్యత అందరి బాధ్యత అని గుర్తు చేశారు. అంతకుముందుగా జగన్ మోహన్ రాజు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి సూపరిటెండెంట్ పీవీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించి ఆసుపత్రి సిబ్బందితో కలిసి హాజరై ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్ రాజు,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,కూచివారిపల్లె మాజీ సర్పంచ్ టెక్కెమో మల్లికార్జున నాయుడు,కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్,రాజేష్ ఆచారి మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు అనసూయ దేవి, నిరుద్యోగ జేపీసీ కన్వీనర్ సిద్దిక్,పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్,క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,నీటి సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు,ఎంపీటీసీ కేశవ, డాక్టర్ వెంకటేశ్వరరాజు, తాళ్లపాక రామ గోవిందరాజు, చెర్లోపల్లి విజయ్ కుమార్ రాజు, దగ్గుబాటి వెంకటేశ్వర నాయుడు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనివాసులు,ముల్లగూరి సుబ్రహ్మణ్యం, మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్,తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రేవూరి నరసింహ,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు,సూర్యనారాయణ రాజు,వెంకట సుబ్బరాజు,మల్లికార్జున రాజు, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు జడ శివకుమార్,మాజీ మండల అధ్యక్షులు కొప్పూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిట్స్లో రుబా సినిమా సాంగ్ను

కళాశాల ప్రాంగణంలో ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు హీరో కిరణ్ అబ్బవరం నూతన సినిమా దిల్ రుబా సినిమా సాంగ్ ను కళాశాల ప్రాంగణం లో ప్రారంభించారు. సినీ ప్రియులు, మీడియా సిబ్బంది మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో గుమిగూడి ఈ ఉత్తేజకరమైన ఆవిష్కరణను వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో కిరణ్ అబ్బవరం మరియు హీరోయిన్ రుక్సార్ ధిల్లాన్ లు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ విశ్వాస్ డేనియల్, కొరియోగ్రాఫర్ జిట్టు మాస్టర్, గేయ రచయిత భాస్కర్ భట్ల, దర్శకుడు రచయిత విశ్వ కరుణ్, కళాశాల ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పై. రామనాథన్ మరియు కమల్ భాషలు పాల్గొన్నారు. కార్యక్రమం లో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, ఈ పాట మరియు సినిమా గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, ఏ సినిమాకైనా సంగీతం గుండె లాంటిదని, మరియు ఈ మా దిల్ రుబా చిత్రం లో ఈ అగ్గిపుల్ల సాంగ్ ప్రేక్షకులతో లోతుగా ప్రతిధ్వనిస్తుందని మరియు అతి తక్కువ సమయంలోనే ఇష్టమైనదిగా మారుతుందని నేను విశ్వసిస్తున్నాను అని అన్నారు. సామ్ సీఎస్ స్వరపరిచిన ఈ పాటలో భాస్కర్ భట్ల రాసిన మనోహరమైన సాహిత్యం ఉంది మరియు అనురాగ్ కులకర్ణి స్వరాలు దీనికి ప్రాణం పోశాయి అని అన్నారు. మంత్రముగ్ధులను చేసే మా సినిమా టీజర్ ఇప్పటికే అభిమానులలో సంచలనం సృష్టించాయి, ఇది సినిమా విడుదల కోసం అంచనాలను పెంచింది అని అన్నారు. ఈ లాంచ్లో మా పాట కు మిట్స్ విద్యార్థులు చేసిన డాన్స్ చాలా బాగుందని విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. సాంగ్ ప్రారంభోత్సవానికి కృషి చేసిన మిట్స్ యాజమాన్యం మరియు సిబ్బందికి మా కృతజ్ఞతలు అని అన్నారు.

యుగపురుషుడు ఎన్టీఆర్:ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పొట్టిపాడు సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే సిద్ధాంతంగా పార్టీని స్థాపించి అతి కొద్ది కాలంలోనే ప్రజాదారణతో ముఖ్యమంత్రిగా ప్రజల మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజుతో పాటు పెద్దఎత్తున టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ రాజకీయాల్లో ఓ లెజెండ్ స్వర్గీయ ఎన్టీఆర్

విశాలాంధ్ర-మదనపల్లె : దేశ రాజకీయాల్లో స్వర్గీయ ఎన్టీఆర్ ఓ లెజెండ్ అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు కితాబిచ్చారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని జనసేన రాయలసీమ జిల్లాల కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, ఆర్.జె.వెంకటేష్, దొమ్మలపాటి యశ్వంత్రాజ్,మార్పూరి శశిధర్ రావు, దేవరింటి శ్రీనివాసులు, యాదగిరి దొరస్వామి నాయుడు, ఎస్.ఎల్.వి రఘు, కొయ్యలమండి రాజారెడ్డి, నిమ్మనపల్లి రత్నమయ్య, నాదెండ్ల అరుణ్ తేజ, మేకల రెడ్డి శేఖర్, పఠాన్ ఖాదర్ ఖాన్, మహబూబ్ ఖాన్, సికిందర్, విద్యాసాగర్, శ్యామల తదితరులతో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దిగ్విజయంగా ముందుకు తీసుకెళుతున్నారని, ఇందుకు 2024 ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ : జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పల్లె సీమల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారని,పల్లె పండుగ ద్వారా గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సుండుపల్లె మండల కేంద్రంలోని రామయ్య నగర్ కాలనీ తోపాటు,దూది మాదిగ పల్లె గ్రామంలో 12 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ.ఈ జయసూర్య,ఏపీవో మాలిక్ భాష,పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్,మండల అధ్యక్షులు కళ్ళే రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,బిజెపి మండల అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు సీనియర్ నాయకులు శివరామ్ నాయుడు,సుండుపల్లె బిసి టిడిపి అధ్యక్షులు బెల్లాల రమణయ్య, రాయవరం సర్పంచ్ షరీఫ్,ఐ.టిడిపి పివిల్వి రమణ, మండల తెలగు యువత అధ్యక్షులు మాలేపాటి సురేష్ నాయుడు,సురేష్,మల్లికార్జున,జనా కిరణ్,బిజెపి నాయకులు వెంకటరామరాజు సుండుపల్లె గ్రామ టిడిపి అధ్యక్షులు సుబ్బ రామ అంజి టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ పోస్టర్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ పోస్టర్ క్యాలెండర్ ను ఎంపీడీవో రామచంద్ర, ఎంఈఓ శ్రీనివాసులు గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో వీరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంబేపల్లె మండల గ్రామ సచివాలయ ఉద్యోగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కడప జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు హీరామియా, ఏపీఎం సంజీవరాజు, వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, మండల, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం బద్వేల్ పురపాలక సంఘం నందు నిర్వహించారు. పట్టణంలో మార్కెట్, బస్టాండ్, రెవెన్యు డివిజనల్ ఆఫీసు దగ్గర ఇతరత్ర ప్రదేశాలలో చెత్త శుభ్రం చేయడం, కాలువలలో పూడిక తీయడం, మానవహారం, గ్యాంగ్ స్వీపింగ్ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పురపాలక సంఘం లోని అందరూ సెక్రటరీలు, బద్వేల్ పురపాలక సిబ్బంది, ప్రజా రోగ్య సిబ్బంది కూరగాయల వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థలు,ప్రజలు పాల్గొన్నారు.

యుగ పురుషునికి ఘన నివాళులు

టిడిపి మండలం అధ్యక్షులు కళ్ళే రెడ్డప్ప

విశాలాంధ్ర-సుండుపల్లె: యుగ పురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లేరెడ్డప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, మాలేపాటి శివరామ నాయుడు, మాలేపాటి సురేష్ నాయుడు,బెల్లాల రమణ, ఎల్వి రమణ,వేములయ్య, సుబ్బరామ్,కిరణ్ నాయుడు,కల్పన, మంగిరి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-కడప రూరల్: తెలుగు జాతిని ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింప జేసిన తెలుగు ప్రజల గుండె చప్పుడు, యుగపురుషుడు, కారణ జన్ముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ స్థాయిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానుల మధ్య స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కి చెందిన వివిధ మహిళా సంఘాలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించడం ప్రత్యేకంగా నిలిచింది.

తెలుగుజాతి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన స్వర్గీయ ఎన్టీఆర్

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ వ్యవస్థపకులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగుజాతి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయులు స్వర్గీయనందమూరి తారక రామారావు అని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వెనుక గల తెలుగుదేశం జెండా వద్ద అన్నగారి చిత్రపటానికి వారు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మహిళలకు ఆస్తులు సమాన హక్కులు కల్పిస్తూ, రైతులకు 50 వేలకే హార్స్ ఈ కార్యక్రమంలో వీరాంజనేయరెడ్డి, సారు శ్రీనివాసులు, ఆలూరు వెంకటసుబ్బయ్య, పత్తి సుబ్బరాయుడు, రోశయ్య, రామ సుబ్బారెడ్డి, ఐవారయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందుగల విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామా రావుకి 29వ వర్ధంతి సంద ర్భంగా బద్వేల్ నియోజక వర్గం సమన్వయకర్త రితేష్ రెడ్డి విజయమ్మల ఆధ్వ ర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం అన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీ యంగా చాటి చెప్పిన మహనీయుడు. అని కొనియాడారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొజ్జా రోషన్న వెంగలరెడ్డి జీవి సుబ్బారెడ్డి మంచారి సూర్యనారాయణ రెడ్డి సుధాకర్ రెడ్డి జగదీష్ బిజి వేముల రాజశేఖర్, బెర్నార్డ్ మిత్తికాయల రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి, శంకర్ రెడ్డి, కాలువపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, భూమిరెడ్డిపల్లి, రమణారెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

క్రిష్ణంగారిపల్లెలో 104 వైద్యసేవలు

విశాలాంధ్ర- తొండూ రు: తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కృష్ణంగారిపల్లి పల్లి గ్రామంలో శనివారం డాక్టర్ ఆరిపుల్లా ఆధ్వర్యంలో 104 వైద్య సేవలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల జబ్బులకు ఉచితంగా చికిత్స అందించారు. రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి నెలకు అవసరమయిన మందులు ఉచితంగా అందచేసారు. అలాగే ప్రతినెల మూడవ శనివారము ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం పరిశు భ్రంగా ఉంచుకో వాలన్నారు. ఇసగలూరు గ్రామంలో లో జరిగిన వ్యాధి నిరోధక టీకాలు. అసంక్రమణ వ్యాధులైన రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ కే సుల ను గుర్తించుటకు చేయు ఇంటింటి సర్వే కార్యక్రమం హెల్త్ ఎడ్యుకేటర్ తనిఖీ చేసారు. ఈ కార్య క్రమము లో హెల్త్ ప్రొవైడర్ సాయి దివ్య, ఆరోగ్య కార్యకర్తలు కేశమ్మ, దీవెనమ్మ, గౌరీ, ఆశా కార్యకర్తలు సరోజమ్మ,రమాదేవి,వరలక్ష్మి పాల్గొన్నారు.

డ్రైవర్లకు కంటిచూపు ప్రధానం

విశాలాంధ్ర-కడప రూరల్: డ్రైవర్లకు కంటిచూపు ప్రధానమని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. స్థానిక ఎంవిఐ కార్యాలయంలో 36వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను పుస్కరించుకుని శనివారం ఆటో డ్రైవర్లకు, వివిధ వాహన డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమన్నారు. డ్రైవర్లకు ఏకాగ్రత ఎంతో అవసరం అన్నారు. రహదారి నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

అర్హులకు ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని

క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయం

విశాలాంధ్ర - బద్వేలు : సిపిఐ గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీర శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్నటి రోజున జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి మూడు సెంటు ఇంటి స్థలం ఇస్తామని పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని ప్రకటించడం హర్షించ దగ్గర విషయమని అన్నారు. రాబోయేటువంటి రోజులలో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న అర్హులైన వారందరికీ పూర్తిస్థాయిలో స్వగృహం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలు నిరు ఉపయో గంగా ఉన్నాయని ఈ కూటమి ప్రభుత్వంలో అయినా అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వీ రమణ నాయకులు వెంకటయ్య, ప్రభాకర్ నరసింహ, శివ,రాజేష్ లక్ష్మయ్య సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రాంతీయ వైద్యశాలలో

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర- రాయచోటి: పీలేరు పట్టణం ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు ఆ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాటలాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలు, ఆసుపత్రి ప్రాంగణం, ఆవరణలో ఎటువంటి చెత్త చెదారం లేకుండా చేస్తామని ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీలత, నాగవేణి, భారతి, శీనయ్య,, స్టాఫ్ నర్సు, నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి: ట్రాఫిక్ సిఐ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలోని డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలతో పాటు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని రాయచోటి పట్టణం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి కోరారు. రాయచోటి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా శనివారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ పిసిఎస్ ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని, ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్లు తమ కుటుంబాలను గుర్తుపెట్టుకోవాలని జాగ్రత్తగా వ్యవహరించాలని డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చని తెలియజేశారు. పిసిఎస్ ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి.స్వాతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది ఎలా వ్యాపించదు ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను వివరించారు. అనంతరం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి స్వాతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, లారీ, ట్యాక్సీ ఆటో డ్రైవర్లు పిసిఎస్ ఎస్ సిబ్బంది, పవన్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర-సంబేపల్లె:సంబేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా సమావేశానికి ఒకరే హాజరైనట్లు తెలిపారు. శనివారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశానికి ఒక ఎంపీటీసీ సభ్యుడు మాత్రం హాజరు కావడంతో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 1/3 ప్రకారం నలుగురు ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని తెలిపారు. సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఆదివారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సభ్యులు సమావేశానికి హాజరు కాకపోతే తిరిగి 90 రోజుల లోపు మండల అధ్యక్షులు వారిని సంప్రదించి సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు నూలివీడు విద్యార్థులు

విశాలాంధ్ర-గాలివీడు : విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జనవరి 26 వ తేదీన జరగబోవు గణతంత్ర దినోత్సవ వేడుకల పెరేడ్ లో నూలివీడు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ హైస్కూల్ స్కౌట్ మాస్టర్ కరకోటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 76 వ భారత గణతంత్ర దినోత్సవ రాష్ట్ర స్థాయి వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌర్నర్ పాల్గొననున్నారు. ఈ వేడుకల్లో రాయలసీమ జోన్ (8 జిల్లాలు) నుండి నూలివీడు జిల్లా పరిషత్ హైస్కూల్ 9 వ తరగతి ఇద్దరు గైడ్ విద్యార్థులు కె.వైష్ణవి, పి.గీతామాధురి, ఇద్దరు స్కౌట్ విద్యార్థులు డి.నరసింహ, పి.గణేష్ లు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయి పెరేడ్ కు ఓ మారుమూల ప్రాంతమైన నూలివీడు హైస్కూల్ విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల ప్రధానోపాధ్యాలు శ్రీనువాసులు, చైర్మన్ జనార్దన్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం:ఎంపిపి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి ఒక్కరూ ఇంటితోపాటు వారి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సురేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ క్రమంలో భాగంగా చెన్నూరు బస్టాండ్ కూడలిలో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల శనివారం స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలను తొలగించడం మురుగు నిల్వ ఉన్నచోట తొలగించడం ఈ కార్యక్రమాలను చేపట్టేందుకోసమని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమాలు జరిగాయని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, పి ఆర్ డి సురేష్ బాబు ప్రతి గ్రామంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ గ్రామ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక హోచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో వీధులను శుభ్రపరుస్తూ మురికి కాలువలను క్లీన్ చేస్తూ ప్రభుత్వ అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయాని ఆరోపించారు. ఇప్పటికి రెండుసార్లు 15 ఫైనాన్స్ నిధులు వచ్చిన స్వచ్ఛ భారత్ కార్మికులకు అరకొర వేతనాలు ఇచ్చారని జిల్లాలో కొన్ని పంచాయతీలలో ఇప్పటికీ స్వచ్ఛభారత్ కార్మికులకు 10 నుంచి 16 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వేతనాలు ఇప్పించాల్సిన ఎంపీడీవో ఈవోఆర్డి పంచాయతీ కార్యదర్శులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ స్వచ్ఛభారత్ కార్మికుల కడుపులు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 680 జీవో తీసుకొని వచ్చి నేటికి నాలుగు సంవత్సరాలు కావస్తున్న నెలకు పదివేల వేతనం జీవో అమలు కావడం లేదని ఉద్యోగ భద్రత కరువైందని చెత్త బండ్లు రిపేరుకు డబ్బులు ఇవ్వడం లేదని డ్రస్సులు, మాస్కులు ,చెప్పులు ఇవ్వడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు కెసి.బాదుల్లా పాల్గొన్నారు.

మామిడి రైతులకు పంటపై అవగాహన

విశాలాంధ్ర-సుండుపల్లి: మామిడిలో పూత పిండ బాగా ఒక్కసారిగా రావాలంటే మల్టీకే 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి దీనితోపాటు బోరాన్ ఒక గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి,పూత, పింద సమయంలో వచ్చే చీడపీడలు అయినా,తేనెమంచి పురుగు పక్షి, కన్ను తెగులు,మసి తెగులు, బూడిద తెగుళ్లను నివారించాలంటే రైతులు పువ్వు మొగ్గ దశ పచ్చి పూత దశ తెల్ల పూత దశ నల్లపూత దశల్లో మందులను పిచికారి చేసుకోవాలి అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి రవిచంద్రబాబు తెలిపారు. అనంతరం శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ పూత మొగ్గ దశలో మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లి లీటరు మరియు గంధకం మూడు గ్రాములు మరియు సాఫ్ రెండు గ్రాములు ఒక లీటర్ నేలకు కలిపి పిచికారి చేయాలి అన్నారు అదే విధంగా పచ్చి పూత దశలో ఇమిడా క్లోఫిడ్ 0.5 మిల్లీలీటరు మరియు వేప నూనె రెండు మిల్లీ లీటరు మరియు హెక్సా కొనజల్ రెండు మిల్లీమీటర్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు,నల్లపూత దశలో గోళీకాయ దశలలో తయోమెతాక్సిన్ 0.3 గ్రాములు మరియు మ్యాన్కో జబ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీళ్లకు కలిపి పిచికారి చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల అన్ని గ్రామాల రైతులు ఉద్యాన అధికారి వనిత,శాస్త్రవేత్త శ్రీనివాసులు సుండుపల్లె గ్రామ ఉద్యాన సహాయకులు మల్లికార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

విశాలాంధ్ర -రాయచోటి: తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి నందమూరి తారక రామారావు అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమానికి అభివృద్ధికి ఆద్యుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నటరత్న నందమూరి తారక రామారావు అని అన్నారు. పార్టీని స్థాపించి, 9 నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా పెద్ద పేట వేయడంతో పాటు రెండు రూపాయలకే కిలో బియ్యం రూపాయికే జనతా వస్త్రాలు, ఆడవారికి ఆస్తిలో వాటా, 50 రూపాయలకే విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరణీ యుడిగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

యుగ పురుషుడు నందమూరి తారక రామారావు

రాజంపేటలో ఘనంగా 29వ వర్ధంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి

విశాలాంధ్ర -రాయచోటి :సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని,ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం అని తెలుగువాడి విశ్వరూపం ఎన్టీఆర్ అని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా రాజంపేట పట్టణ కేంద్రంలోని బైపాస్ కూడలిలో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల మాలవేసి ఘన నివాళులు అర్పించి ఎన్టీఆర్ను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నటికీ మరువలేనివి అన్నారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో భువనగిరి పల్లి టిడిపి నాయకులు చంగల్ రాయుడు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పేదలకు సహాయ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి రమణ, టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, షామీర్ భాష, తలిశెట్టి రమేష్, నాగినేని నాగేశ్వర్ నాయుడు, పత్తిపాటి కుసుమ కుమారి, రవి నాయుడు, సుధాకర్, బలిజపల్లి సుధాకర్, ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

కల్లూరు విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర- చెన్నూరు : సమా జమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి శివారెడ్డిలో పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న), రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, యువ నాయకులు ఆవుల పవన్ కుమార్ రెడ్డి, మన్సూరు అక్బర్, కొండపేట మాజీ సర్పంచ్ మన్నె మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుబ్బయ్య, గో దిన శ్రీనివాసులు, ఆకుల చలపతి, వెల్బుల సుబ్రహ్మణ్యం, ఐటిడిపి చాంపియన్ మణికంఠ, చెన్నూరు రాంప్రసాద్, మంజూర్ అహ్మద్, చిన్నయ్య, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలును జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కడప రూరల్ : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐఎ వైఫ్ జిల్లా 15వ మహా సభలు ఈనెల 25 26 తేదీన బద్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్నామని ఇలా మహాసభలు జయప్రదం చేయాలని అఖిల భారతీయ యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్‌లు కోరారు. శనివారం సిపిఐ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఈనెల 25న బద్వేల్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తోపాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు యువత నిరుద్యోగ హక్కుల కోసం అఖిల భారత యువజన సమాఖ్య పోరాటం కృషి చేస్తుందని తెలిపారు జిల్లా 15వ మహాసభలు బద్వేలు పట్టణంలో నిర్వహిస్తున్నామని 25న జరిగే బహిరంగ సభకు యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ జిల్లా నాయకులు శరత్, పట్టణ నాయకులు మల్లేసు, హరి, క్రిష్ణ పాల్గొన్నారు.

హోరా హోరీగా సబ్ జూనియర్ హాకీ పోటీలు

ఫైనల్స్ చేరుకున్న కడప అనకాపల్లి జట్లు

విశాలాంధ్ర– మదనపల్లె : మదనపల్లి బీటీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ హాకీ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీల్లో కడప, అనకాపల్లి జట్లు సత్తా చాటి ఫైనల్ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి. 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ హాకీ పోటీలు గత రెండు రోజులుగా మదనపల్లె బీటి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నారు. కృష్ణ, విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు, నెల్లూరు, ఏలూరు, కడప, కాకినాడ, తిరుపతి, సత్యసాయి జిల్లా, పశ్చిమగోదావరి, అన్నమయ్య, చిత్తూరు, అనకాపల్లి జిల్లాల నుంచి హాకీ జట్లు పాల్గొన్నాయి. శనివారం నిర్వహించిన లీగ్ దశ నుంచి క్వార్టర్ ఫైనల్ దాటుకుని సెమీఫైనల్ లో కడప, తిరుపతి జట్లు అన్నమయ్య అనకాపల్లి జట్లు హోరా హోరీగా తలపడ్డాయి. ఈ పోటీల్లో కడప, అనకాపల్లి జట్లు సత్తాచాటి ఫైనల్ బెర్త్ ను ఖరారు చేరుకున్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను నిర్వహిస్తున్నట్లు హాకీ అకాడమీ జనరల్ సెక్రెటరీ శివప్రసాద్ తెలిపారు. శనివారం జరిగిన మ్యాచ్ లను హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు, ట్రెజరర్ థామస్ లు వీక్షించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మైదుకూరులో జరిగిన 'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రొద్దుటూరు మున్సిపాల్టీలో నిధులు లేని కారణంగా కూరగాయల మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రజలకు ఎంతో అవసరమైన కూరగాయల మార్కెట్ నిర్మాణం పూర్తి చేయించాల్సిందిగా విజ్ఞప్తి లేఖను ప్రవీణ్‌కుమార్ రెడ్డి అందజేశారు. అదే సమయంలో ప్రొద్దుటూరు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించారు.

సిఎంను కలిసిన రితీష్ రెడ్డి

విశాలాంధ్ర– అట్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడపజిల్లా పర్యటన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనలో మైదుకూరు పర్యటనకు వచ్చిన సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజవర్గ బిజెపి అభ్యర్థి బొజ్జ రోశన్న,బద్వేల్ నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు మంచారు సూర్యనారాయణ రెడ్డి లు శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన దేవస్థానం ఫారెస్ట్ క్లియరెన్స్ కొరకు మరియు నియోజకవర్గంలోని చెరువులకు అన్నింటికీ తెలుగంగ కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రతి చెరువుకు నీరు అందేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, బద్వేల్ మండలం పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, మిత్తికాయల రమణ, జీవి సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి, నరసింహనాయుడు భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రితీష్ రెడ్డి వెంట వెళ్లారు.

తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్

ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కసెట్టి కళ్యాణ మండపంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ 29 వర్ధంతి మైదుకూరులో జరగడం మీ అదృష్టం అని, తెలుగు జాతి ఆత్మగౌరవం నందమూరి తారక రామారావు అన్నారు. బడుగు బలహీనవర్గాలకు చెరగని ధైర్యం నందమూరి తారక రామారావు అని ఆరోజు ఆయన ఇచ్చిన ఫించన్ 35 రూపాయలు ఈరోజు 4000 వేల రూపాయలకు పెంచామన్నారు. నందమూరి తారక రామారావు ఒక స్ఫూర్తి ఆదర్శం అన్నారు. ఒక రైతు కుటుంబంలో జన్మించిన వ్యక్తి అంచలంచెలుగా ఎదిగాడన్నారు. అటువంటి మహానేత మళ్ళీ పుట్టడు అన్నారు. ఒకప్పుడు రాయల సీమ రతనాల సీమ అనంతపురం జిల్లా ఎడారిగా మారుతుండగా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పనులు చేశాం అన్నారు. పోలవరం ప్రాజెక్టు నీరు సముద్రంలోకి వెళ్ళినాయి వాటిని తెలుగుదేశం పార్టీ ఆపిందన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం నిర్మాణం చేపట్టి తీరుతామన్నారు. ఎన్టీఆర్ జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులకు నీరు అందిస్తామని నేరుగా నీరు అందించి తీరుతాం అన్నారు. నేను కూడా రాయలసీమలోనే పుట్టాను, కరువు రాయలసీమపై భాధ్యత తీసుకుంటానన్నారు. కడప జిల్లా కొప్పర్తికి 2300 కోట్ల రూపాయలు ఇచ్చాం, కొప్పర్తికి పారిశ్రామికంగా ఆదుకొని ఉద్యోగాలు కల్పిస్తామని 250 కోట్ల రూపాయలతో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచంలో అందమైన పర్యాటక ప్రాంతం గండికోటకు కేంద్ర 80 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించిందని, గండికోటను ప్రపంచంలో 10వ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. మొన్న ఎన్నికల్లో 93 శాతం సీట్లు మనమే గెలిచామని తెలుగుదేశం పార్టీ ఎన్నడూ గెలవని రీతిలో మనం విజయం సాధించామన్నారు. కడప పార్లమెంటు కూడా మనమే గెలవాలన్నారు. రానున్న ఎన్నికలలో కష్టపడదాం ఇంకొంచం కష్టపడి వుంటే ఆ 25సీట్లు కూడా గెలిచే వాళ్ళం అన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఇంచార్జి మంత్రి సవిత, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూల్, కడప రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, జేసి అదితి సింగ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి వాసు (శ్రీనివాస్ రెడ్డి), బద్వేల్ టీడీపీ ఇంచార్జి రితీష్ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి, పులివెందుల మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు బి.టెక్ రవి (రవీంద్రనాథ్ రెడ్డి), బద్వేల్ మాజీ ఎమ్మెల్యే టీడీపీ నాయకురాలు విజయమ్మ, కమలాపురం మాజీ ఎమ్మెల్సీ పుట్టా నరసింహా రెడ్డి, ధనపాల జగన్, పుట్టా ప్రభాకర్ యాదవ్, రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లేఔట్లలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర–రాయచోటి: రాయచోటి మండలం దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ గృహ నిర్మాణ లేఔట్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి రూరల్ దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ లేఔట్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పలు పనులను తనిఖీ చేశారు. సదరు లేఔట్, ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న లేఔట్లలో సీసీ రోడ్ల నిర్మాణ ప్రగతి, విద్యుత్ పోల్స్, మరియు లైన్ల ఏర్పాటు, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన, ఆర్చి నిర్మాణం తదితరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీ లు శివయ్య, వెంకటరత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, హౌసింగ్ డిఈ సుబ్బరామయ్య, ఏఈ రామ్మోహన్ రెడ్డి, తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో వెంకటేష్, విద్యుత్తు, హౌసింగ్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను సాధించాలి

ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : దేశ ప్రధాని నరేంద్ర దామోదర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,డిఎఫ్ఓ జగన్నాధం పిలుపునిచ్చారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్, డిఎఫ్ఓ ముగ్గురు కలిసి స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి సంబంధించిన జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ అధికారులు అందరూ కలిసి ర్యాలీగా బయలుదేరి ఎర్రచందన పార్కు వరకు వెళ్లారు.కార్యక్రమ లక్ష్యాలు నూరు శాతం సాధించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి నూరు శాతం చెత్త సేకరించాలన్నారు. ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేయాలన్నారు. చెత్త కుప్పలు లేని సమాజాన్ని సాధిద్దాం అన్నారు. నీటిని వృధా కాకుండా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మన ఇంటిని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతకు కూడ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ తో పాటు అందరూ స్వీపర్లు పట్టుకుని చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్ మహబూబ్ చాంద్, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు, ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ ఎం మహేశ్వర, ఎఇ లు కెవి రమేష్, వైవి సుబ్రమణ్యం, సునీ త, ఇ గిరిధర్, సి దినేష్, సర్పంచ్ బుడిగి శివయ్య, ఇఓ వివి ప్రసాద్ రావు, ఎపిఓ మృత్యుంజయ నాయుడు, ఎపిఎం పందేటి వసుంధర, సిడిపిఓ టిపి సౌభాగ్యమ్మ, ఎంఇఓ సుందరంబాబు, ఆర్ఐ లక్ష్మీదేవి, సూపరిం టెండెంట్ ఎం శివకుమార్, టిడిపి నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్, సయ్యి ద్ లాల్ భాష, మౌలా పఠాన్, మంజుల, ఎద్దల బాలచంగమ్మ, కొమ రాల రాజశేఖర్, ముత్యాల కిషోర్ కుమార్, ఎండిఓ ఆఫీస్ స్టాఫ్ అడ్మి నిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రబాబు, టైపిస్టు ఎం నాగరాజు, శ్రీకాంత్, విఆర్ఓలు, విఆర్ఎలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.